క్లుప్తంగా

యువకుడి వైద్యానికి దాతల సాయం

- హైబీపీతో కోమాలోకి
- ఆపరేషన్‌కు రూ.15 లక్షలు అవసరం
- అండగా నిలుస్తున్న తోటి స్నేహితులు
- మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ప్రభుత్వ విప్ సూచన

వేములవాడరూరల్: నిద్రలోనే హైబీపీ పెరిగి కోమాలోకి వెళ్లిన యువకుడి వైద్యానికి పలువురు సాయం అందిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. వేములవాడకు చెందిన సరిపెల్లి రాకేశ్ బీపీ పెరిగి కోమాలోకి వెళ్లగా కరీంనగర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయన ఆపరేషన్‌కోసం రూ. రూ.15 లక్షలవరకు ఖర్చవుతాయని వైద్యులు తెలిపారు. నిరుపేదకు చెందిన రాకేశ్ కుటుంబానికి అంత స్థోమత లేకపోవడంతో తోటి స్నేహితులు అండగా నిలిచారు. వాట్సాప్ గ్రూపుల్లో దాతలసాయం కోరగా పలువురు స్పందించి చికిత్సకోసం తోచిన సాయం చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కరీంనగర్ ఆస్పత్రి యాజమాన్యంతో ఫోన్‌లో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

కార్యవర్గం ఎన్నిక



ఇల్లంతకుంట : మండలకేంద్రంలోని గౌడసంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొయ్యడ రాజయ్య, ఉపాధ్యక్షుడిగా అంతటి రమేశ్, ప్రధాన కార్యదర్శిగా బండారి శ్రీనివాస్, కోశాధికారిగా ముంజ భాస్కర్, డైరెక్టర్లుగా సుధగోని నాగేంద్రం, కొయ్యడ లింగయ్య, అంతటి రవి, వొల్లాల రాజు, బొంగోని అనిల్, పంజాల సతీశ్, గైని శ్రీకాంత్, అంతటి రాజయ్య, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నేడు సింగిల్‌విండో సమావేశం

కోనరావుపేట: మండలంలోని కొలనూర్, కోనరావుపేట సింగిల్‌విండో సమావేశాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు సీఈవోలు గాజుల రాజేశం, కేశవులు తెలిపారు. చైర్మన్లు సంకినేని రాంమోహన్‌రావు, బండ నర్సయ్య అధ్యక్షతన జరిగే ఈ సమావేశాలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరవుతున్నారని, విండో పరిధిలోని రైతులు హాజరుకావాలని కోరారు.

ఐఎంఏ అధ్యక్షుడిగా చందర్‌నాయక్



ముస్తాబాద్: మండలంలోని సేవాలాల్ తండా గిరిజన గ్రామానికి చెందిన భూక్య చందర్‌నాయక్ సిద్దిపేట జిల్లా ఐఎంఏ అధ్యక్షుడిగా ఆదివారం ఎన్నికయ్యారు. సిద్దిపేట ప్రభుత్వ వైద్యకళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ చందర్‌నాయక్ సిద్దిపేట జిల్లా ఐఎంఏ అధ్యక్షుడిగా ఎన్నికవడంపై సిరిసిల్ల జిల్లా ఐఎంఏ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ చింతోజు శంకర్, టీఎస్‌పీఎస్సీ మాజీ సభ్యుడు డాక్టర్ ఎరవెల్లి చంద్రశేఖర్ రావు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

సిరిసిల్ల టౌన్: నిత్యావసర సరుకుల ధరలపై కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీని ఎత్తివేయాలని, పెరిగిన నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, పట్టణ కార్యదర్శి పంతం రవి, జిల్లా కమిటీ సభ్యులు ఆద్య వేణు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వార్షికోత్సవ సంబరం



గంభీరావుపేట: గంభీరావుపేటకు చెందిన పే బ్యాక్ టు సొసైటీ ఐదో వార్షికోత్సవ సంబురాలు ఆదివారం నర్మాల ఎగువమానేరు ప్రాజెక్టు పరిసరాల్లో ఘనంగా నిర్వహించారు. ఐదేళ్లలో సొసైటీ చేపట్టిన సేవా కార్యక్రమాల గురించి చర్చించారు. భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం ఇటీవల పదోన్నతులు పొందిన వారికి, బదిలీలపై వెళ్లిన వారికి, కొత్తగా ఉద్యోగాలు సాధించిన వారిని సత్కరించారు. మెడిసిన్, ప్రొఫెషన్ కోర్సులు చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ భిక్షపతి, ఎంఈవోలు గంగారాం, కరికె యోసెఫ్, ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, జీహెచ్ఎం రవీందర్, దోసల శ్రీనివాస్, పోతుల నారాయణ, తాటిపల్లి రాజయ్య, బాలరాజు, మణెమ్మ, ధర్మపురి, నర్సవ్వ, భూదేవి, సత్యరాములు, భాను, రమేశ్, ప్రభాకర్, అజయ్‌కుమార్, రాజు, బాల ఎల్లం, మరాఠి మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

- యథేచ్ఛగా రైస్‌మిల్లుల నిర్మాణాలు
- దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న ప్రజలు
- నిబంధనలు పాటించని యజమానులు

శివారు కంపు

వేములవాడరూరల్: వేములవాడ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కొందరు రైస్‌మిల్లుల యజమానులు ఇష్టారాజ్యంగా మిల్లులు నిర్మిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. మిల్లు నిర్మాణం కోసం నిబంధనలు పాటించకుండా యథేచ్ఛగా నిర్మాణాలు చేయడంతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడంతోపాటు అనారోగ్యంబారిన పడతున్నారు. నిర్మాణాల కోసం యజమానులు సంబంధిత శాఖ అధికారులకు ముడుపులు అప్పచెబుతూ ఇష్టారాజ్యంగా అనుమతులు పొందడంతోనే ఈ నిర్మాణాలు జరుపుతున్నట్లు ఆ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై గతంలో సంబంధిత అధికారులతోపాటు జిల్లా అధికారులకు కూడా ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇటీవల వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి శివారులో నిర్మించిన మహాలక్ష్మి, మారుతి రైస్‌మిల్లులపై ఆ ప్రాంత రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

జనావాసాల మధ్య మిల్లులు

వేములవాడలో జనావాసాల మధ్య రైస్‌మిల్లులు నిర్మిస్తున్నారని మల్లారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వీరారెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు. పట్టణానికి దూరంలో ఉండాలని నిబంధనలు ఉన్నప్పటికీ అలాంటివేవీ పట్టించుకోకుండా నిర్మాణాలు చేపడుతున్నారని ఆయన తెలిపారు. మల్లారం, చెక్కపల్లి, శాత్రాజుపల్లి, బోయినపల్లి, తిప్పాపూర్ ప్రాంతాల్లో కూడా మిల్లులు ఉన్నాయని వాటిపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

మర్రిపల్లి శివారులో..

మర్రిపల్లి గ్రామ శివారులోని 750 సర్వే నంబర్‌లో నిర్మించిన మహాలక్ష్మి, మారుతి రైస్‌మిల్లుల నుంచి వెదజల్లుతున్న దుర్వాసనతో ఇక్కడ ఉండలేకపోతున్నామని పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జిల్లా కేంద్రానికి చెందిన పలు విభాగాల అధికారులు మిల్లుపై వచ్చిన ఆరోపణలతో తనిఖీలు చేపట్టారు. పాఠశాలకు వెళ్లిన అధికారులకు ప్రిన్సిపాల్ శకుంతల, విద్యార్థులు మిల్లుల నుంచి దుర్వాసనతో పాటు దుమ్ము, ధూళితో చర్మ వ్యాధులు వస్తున్నాయని వారు వాపోయారు.



మర్రిపల్లిలో తనిఖీలు చేస్తున్న అధికారులు (ఫైల్)

కుంట ఆనవాళ్లు లేవు



ఈ ప్రాంతంలో మల్లయ్యకుంట ఉండేది. కొన్నేళ్ల క్రితం కుంట ఉన్న ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఆనవాళ్లు కూడా లేవు. ఇక్కడ మిల్లులు నిర్మించడంతో కుంట మాయమైంది. ఈ ప్రాంతంలో మిల్లులతో పంటలకు కూలీలు రావడం లేదు.

– కొమ్ము శంకరయ్య, మర్రిపల్లి

చర్యలు తీసుకోవాలి



మిల్లుల నుంచి వస్తున్న కాలుష్యం, దుర్వాసనతో పంట చేన్లలోకి కూలీలు పనులకు కూడా రావడం లేదు. పలుసార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదు. ఇప్పటికైనా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.

– పారం మల్లేశం, రైతు, మర్రిపల్లి

ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలి



ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

తంగళ్లపల్లి: ఉపాధిహామీలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని కోరు తూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన హా మీలను నెరవేర్చాలన్నారు. దీనికి ఆయన సా నుకూలింగా స్పందించి సీఎంతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల జిల్లా అధ్యక్షుడు నేదూరి మధు, ప్రచార కార్యదర్శి పసుల శేఖర్, నాయకులు లకావత్ మున్నా నాయక్, మంద రాజు, జేరిపోతుల చంద్రశేఖర్, అజ్మీరా రాజు, మరాఠీ రవికుమార్, ఎడపెల్లి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

విప్‌ను కలిసిన వెంకట్రావుపేట బాధితులు

కోనరావుపేట: మండలంలోని వెంకట్రావుపేటకు చెందిన సుమారు 30 మంది బాధితులు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. బాధితులు తెలిపిన వివరాలు. గ్రామానికి చెందిన పాత స్వాతి అనే వ్యాపారి గత 20 ఏళ్ల నుంచి కిరాణం నడుపుతూ గ్రామంలోని సుమారు 30 మంది దగ్గర రూ.80లక్షలు తీసుకొని 15 రోజుల క్రితం గ్రామం నుంచి వెళ్లిపోయిందన్నారు. దీంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వారు ఎమ్మెల్యేకు వివరించారు. గ్రామంలో స్వాతి నిర్మించిన ఇల్లును సైతం అమ్మినట్లు తెలిసిందన్నారు. తమకు ఆమె నుంచి రావాల్సిన డబ్బులను ఇప్పించాల్సిందిగా చెరుకుపల్లి మాధవరెడ్డి, లక్ష్మారెడ్డి, కామిండ్ల ధర్మరాజు, సందు మురళి, శనిగరం బాలయ్య, వడ్లాల లక్ష్మీరాజ్యం, గురక బాలయ్య, కుమ్మరి తిరుపతి, పల్లం నర్సింహారెడ్డి, మంతెన శంకర్, తాడు రమేశ్‌తోపాటు మరికొందరు విప్‌ను కోరారు. ఇక్కడ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, మాజీ సర్పంచ్ నాలుక సత్యం, జొగ్రీగ వెంకటేశం, మాజీ ఎంపీటీసీ పల్లె మంజుల రవీందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

గోడలో ఊడలు..

వేములవాడ: వేములవాడ మండల పరిషత్ ఆవరణలోని సినారె కళామందిరం భవనం గోడలోకి మర్రి చెట్టు ఊడలు పాతుకుపోయాయి. ఈదురుగాలులు, వర్షాలకు భవనం దెబ్బతినడమే కాకుండా ఆ ప్రాంతంలో ఉండేవారికి ప్రమాదం పొంచి ఉందని వాకర్స్ క్లబ్ సభ్యులు వాపోతున్నారు. అధికారులు దృష్టిసారించి చెట్టును తొలగించి రక్షణ కల్పించాలని కోరుతున్నారు.



ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ముస్తాబాద్: సమగ్ర శిక్ష అభియాన్‌లో 15ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలని ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తుమ్మ రాజేందర్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గ్రామీణ విద్యా వ్యవస్థలో ఎన్నో ఏళ్లుగా సేవలు అందిస్తున్న ఉద్యోగులు కనీస వేతనాలు కరువై ఇబ్బంది పడుతున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. మూడేళ్లు పనిచేస్తేనే రెగ్యులర్ చేసే నిబంధనలు ఉన్నాయని గుర్తుచేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి పరిష్కరించాలని లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు.

బైక్ అపహరణ

చందుర్తి: మూడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ పరిసరాల్లో ఆదివారం నిలిపిన ఓ భక్తుడి బైక్‌ను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. మర్రిగడ్డకు చెందిన నేతికుంట శ్రీనివాస్ తన బైక్‌పై ఆలయానికి వచ్చాడు. ఆలయం బయట బైక్ నిలిపి దర్శనానికి వెళ్లాడు. వచ్చి చూసేసరికి బైక్ కనిపించకపోవడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ ఫుటేజీలను పరిశీలించిన పోలీసులు బైక్‌ను రుద్రంగి వైపు తీసుకెళ్లినట్లు గుర్తించారు.

హోటల్ గంగమ్మ మృతి

వేములవాడ: వేములవాడ ప్రభుత్వ హైస్కూల్, కాలేజీ విద్యార్థులకు సుపరిచితమైన హోటల్ గంగమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతిచెందింది. స్థానిక చెక్కపెల్లిరోడ్డులో గంగమ్మ హోటల్‌కు వచ్చి మిర్చీలు తినడం విద్యార్థులకు అలవాటు. గంగమ్మ మృతిచెందిందన్న విషయం తెలుసుకున్న హైస్కూల్, కాలేజీ పూర్వ విద్యార్థులు నివాళి అర్పించారు.

ఎస్సైకి సన్మానం



ఎస్సైని సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తంగళ్లపల్లి: మండల ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రామ్మోహన్‌ను ఆదివారం పలువురు బీఆర్‌ఎస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఎస్సైని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు అవధూత మహేందర్, నెల్లుట్ల మహేశ్, రమేశ్, శ్రీకాంత్, మధు పాల్గొన్నారు.

ఏఎంసీ పాలకవర్గానికి సన్మానం



పాలకవర్గాన్ని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్: పార్టీలో పనిచేసే వారికే తగిన గుర్తింపు ఉంటుందని మండలశాఖ అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పోతుగల్ ఏఎంసీ పాలకవర్గాన్ని ఆదివారం ఘనంగా సన్మానించారు. మండలంలో కొన్నేళ్లుగా పనిచేస్తున్న తలారి నర్సింలు, రాణి దంపతులకు కాంగ్రెస్ ఇన్‌చార్జి ఏఎంసీ చైర్ పర్సన్‌గా అవకాశం కల్పించారన్నారు. ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణినర్సింలు, వైస్ చైర్మన్ వెల్ముల రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుండం నర్సయ్య, సీనియర్ నాయకుడు రాజిరెడ్డి, పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, డైరెక్టర్లు ప్రతాప్‌రెడ్డి, సత్తయ్య, ముణ్యానాయక్, సారగొండ రాంరెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

రుద్రంగి: ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. డీసీసీ కార్యదర్శులు తర్రె లింగం, చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నా యకులు ఎర్రం గంగ నర్సయ్య, మల్లయ్య, గండి నారాయణ, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.


చిన్నారికి ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రం అందజేత



అభినయకు ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రం అందించిన వేంకటేశ్వర్‌రావు

ముస్తాబాద్: మండలంలోని సేవాలాల్ తండాకు చెందిన రమావత్ అభినయకు సామాజిక కార్యకర్త చిట్నేని వెంకటేశ్వర్‌రావు రూ.10వేల విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాన్ని ఆదివారం అందజేశారు. అభినయ ఆరో తరగతి చదువుతుండగా, తల్లి పద్మ అనారోగ్యంతో మృతిచెందింది. తండ్రి రాజు కూలీ పనులు చేస్తుండగా, మరో వివాహం చేసుకున్నాడు. దీంతో చిన్నారి అభినయ బాగోగులు, భవిష్యత్ చదువుల కోసం రూ.10వేలు ఎస్‌బీఐలో డిపాజిట్ చేసి బాండ్‌ను అందజేశారు. తల్లిదండ్రులను కోల్పోయిన ఐదేళ్ల చిన్నారి హర్షవర్ధన్‌కు బాగోగుల కోసం రూ.5వేల నగదును అందించారు. ఇద్దరు చిన్నారుల ఉన్నత చదువులకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని సామాజిక కార్యకర్త వెంకటేశ్వర్‌రావు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్ట బాపురావు, ఏఎంసీ మాజీ చైర్మన్ అంజన్‌రావు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రావు తదితరులున్నారు.

జీపీ కార్యాలయం ఆవరణలోనే మూత్ర విసర్జన



ముస్తాబాద్: ముస్తాబాద్ మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలోనే పలువురు మల మూత్ర విసర్జన చేస్తున్నారు. కార్యాలయం భవన సముదా యంలోనే నిత్యం మూత్ర విసర్జన చేయడంతో దుర్వాసన వస్తోందని పలువురు వాపోతున్నారు. కార్యాలయ భవనం చుట్టు ప్రహరీ ఉన్నా పనులపై ఇక్కడికి వచ్చేవారు బహిర్భూమికి ఖాళీ స్థలాన్ని వినియోగిస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



వేములవాడరూరల్: ప్రయాణికుల సౌకర్యార్థం ప్రతి గ్రామంలో బస్‌షెల్టర్‌ను నిర్మించారు. అయితే వేములవాడ రూరల్ మండలంలోని ఫాజుల్‌నగర్ బస్‌షెల్టర్ ముందు డ్రైనేజీపై పైకప్పు లేకపోవడంతో ప్రమాదం పొంచి ఉంది. అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
గ్రామ పంచాయతీ కార్యదర్శి 9948275909

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

కేకేను విమర్శిస్తే ఊరుకోం



మాట్లాడుతున్న ప్రవీణ్ జే టోని

తంగళ్లపల్లి: కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్ రెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోబోమని పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని హెచ్చరించారు. ఆదివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ నాయకులు అధికారం కోల్పోయిన బాధలో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. రేషన్ డీలర్ల నియామకాలు నిబంధనల ప్రకారమే జరిగాయని, బీఆర్‌ఎస్ హయాంలో రేషన్ డీలర్లను ఎందుకు నియమించలేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, నాయకులు కటకం రాజశేఖర్, గుగ్గిళ్ల శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బైరినేని రాము, ఏఎంసీ డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, పరుశురాం, తిరుపతి రెడ్డి, గుగ్గిళ్ల రాములు, అరెపల్లి బాలు, గంగు కొండయ్య, కొత్త రవి, నాయకులు మునిగెల రాజు, కిషన్, చందు, నాగరాజు, చిలుక శ్రీను, మహేశ్ పాల్గొన్నారు.

కేకే మహేందర్‌రెడ్డిని విమర్శించే స్థాయి బీఆర్‌ఎస్ నాయకులకు లేదు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

సిరిసిల్ల అర్బన్: కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిని విమర్శించే స్థాయి బీఆర్‌ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గత ప్రభుత్వం వల్లే చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎల్లె లక్ష్మీనారాయణ, కత్తెర దేవదాసు, ఆకునూరి బాలరాజు, గోనె ఎల్లప్ప, నేరెళ్ల శ్రీకాంత్, గుండ్లపల్లి గౌతమ్, రాగుల జగన్, కుడిక్యాల రవి, వేముల రవి, రవి, అన్నల్‌దాస్ భాను పాల్గొన్నారు.

విద్యుత్ బకాయిల చెల్లింపునకు సమయం ఇవ్వాలి

వీర్నపల్లి: మండలంలోని గర్జనపల్లి గ్రామ పంచాయతీ పరిధి ఎస్సీ కాలనీలో గతంలో విద్యుత్ అధికారుల అధికంగా బిల్లులు కొట్టారని ఎస్సీ కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ... బిల్లుల చెల్లింపు విషయంలో అధికారులు విద్యుత్ వైర్లను స్తంభాల పైనుంచి సమాచారం ఇవ్వకుండా తొలగించారన్నారు. బకాయిలుంటే వాటిని వాయిదా పద్ధతిలో చెల్లిస్తామని తెలిపినా విద్యుత్‌ను తొలగించారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. మానువాడ భూమయ్య, గజ్జెల ప్రశాంత్, గజ్జెల అశోక్, నగరపు పోచయ్య, గజ్జెల శ్రీనివాస్, దోమకొండ మల్లయ్య, పోతుగంటి రమేశ్, లింగం పల్లి శంకర్, గుంటుకు నరేందర్, గజ్జెల ఉపేందర్, లంక నరేందర్, గుమ్మడి గణేష్, నగరపు శంకర్, అంకమల్ల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బియ్యం వితరణ

కోనరావుపేట: మండలంలోని మర్తనపేట గ్రామానికి చెందిన కస్ప భాను ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేశారు. ఇక్కడ యూత్ సభ్యులు, తదితరులున్నారు.

హైమాస్ట్ లైట్లు అందజేత

ఇల్లంతకుంట : మండలంలోని రేపాకలో మాజీ ఎంపీటీసీ సుమలత మల్లేశం రూ.5వేల విలువగల హైమాస్ట్‌లైట్లను గ్రామ పంచాయతీకి ఆదివారం వితరణ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దయాసాగర్, ప్రతాపరెడ్డి, చంద్రారెడ్డి ,బాబు, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర సన్నిధిలో ఆదివారం భక్తులరద్దీ కొనసాగింది. సాయంత్రం 4 గంటలవరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	04	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	18	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	03	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	01	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	09	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	14	560
నందీశ్వర సూట్స్	04	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	29	448
పార్వతీపురం స్పెషల్	28	672
పార్వతీపురం సాధారణ	27	336

– వేములవాడ

పరామర్శ

వేములవాడ: పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన వారాల దేవయ్య తండ్రి నారాయణ ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ ఆదివారం పరామర్శించారు. ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

గంభీరావుపేటలో కేకే...



గంభీరావుపేట: మండలంలో ఇటీవల వివిధ కారణాలతో పలువురు మృతిచెందగా బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, ఏఎంసీ వైస్ చైర్మన్ అంజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి, పట్టణశాఖ అధ్యక్షులు రాజుగౌడ్, అజాం, రాజం, కోట లింగం, రాజనర్సు, రాజారాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలంలోని వెల్జీపూర్‌లో మాజీ ఎంపీటీసీ గుండ ముత్తయ్య తల్లి మృతిచెందగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఇల్లంతకుంట మండల సెస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఉడతల వెంకన్న, సంతోష్ రెడ్డి తదితరులున్నారు.

కోనరావుపేట: మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన శ్రీ రామోజు విష్ణు ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు ఆదివారం పరామర్శించారు. ఆయన వెంట సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, సింగిల్‌విండో చైర్మన్ సంకినేని రాంమోహన్‌రావు, వైస్‌చైర్మన్ కాశవేని మహేశ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు దేవయ్య, తదితరులున్నారు.